41

విషయము నెం: 178

విషయము:- మధురవాడ లేఅవుట్‌లో గృహ నిర్మాణ సముదాయము కట్టుట - పరిపాలనా సంబంధమైన ఆమోదము ఉపాధ్యక్షులు వారు మంజూరు చేసినారు - బోర్డు వారి ఖరారు కొరకు.

ఎజెండా నోటు:-

నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం, మధురవాడ లేఅవుట్‌లో గృహ నిర్మాణము 'హడ్కో' వారి ఆర్థిక సహాయముతో నిర్మించుటకు నిశ్చయించినారు. హైదరాబాదులో 21-7-92 తారీఖున హడ్కో వారి రీజనల్ టెక్నికల్ కమిటీలో ఈ స్కీముకి ఆమోదము తెలిపినారు. గృహ నిర్మాణము ఈ క్రింది తెలిపిన టైపులలో నిర్మించుటకు ఆమోదము తెలిపినారు.

| వరుస సంఖ్య | గ్రూపు పేరు | యూనిట్ల సంఖ్య |
|---|---|---|
| 1) | ఎమ్.ఐ.జి.I 'ఎ' టైపు. | 50 |
| 2) | ఎమ్.ఐ.జి.I 'బి' టైపు. | 51 |
| 3) | ఎమ్.ఐ.జి.II టైపు. | 50 |
| | మొత్తం | 151 |

ఉపాధ్యక్షులు, ఉడా వారు పరిపాలనా సంబంధమైన ఆమోదము పైన పేర్కొన్న గృహ నిర్మాణము నిర్మించుటకు రూ.147 లక్షలు మంజూరు 9-8-92 తారీఖున చేసినారు.

పై స్కీమును 6 గ్రూపులుగా విభజించి టెండర్లు పిలవడమయినది. టెండర్లు 11-9-92వ తారీఖున స్వీకరించబడును.

పై విషయము ఉడా బోర్డు వారి ముందు ఉంచడమయినది. ఉపాధ్యక్షులు వారి చర్యను ఖరారు చేయవలసినదిగా కోరడమయినది.

విషయము నెం. 178 ఆమోదించి ఖరారు చేయడమైనది.